RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 267 | ఆదివారం, మార్చి 08 2026 | ఎడిటర్ : బట్టు లక్ష్మీనారాయణ, | పేజీలు : 6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupatì, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

## మహిళలకు తెలంగాణ అత్యంత

# సురక్షిత రాష్ట్రం

- జేఎన్టీయూ ఆడిటోరియంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమం
- పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ శివధర్ రెడ్డి
- మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని వెల్లడి




**హైదరాబాద్ :** మహిళల ప్రాధాన్యం గుర్తించి కాంగ్రెస్ పార్టీలో పదవులు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్న సీఎం మనల్ని మనం సవరించుకోవాలని అన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నామని తెలిపారు. సోషల్ మీడియాలో మహిళలను వేధించే ఘటనలు తాజాగా పెరుగుతున్నాయన్న సీఎం వాటిని కట్టడి చేయాలని పిలుపునిచ్చారు. జేఎన్టీయూ ఆడిటోరియంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డీజీపీ శివధర్‌రెడ్డి పాల్గొన్నారు. మహిళలను వేధించడానికి టెక్నాలజీ వాడుతున్నారు : మహిళలు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకువచ్చామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులని, తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వానికి మహిళలపై సంపూర్ణమైన విశ్వాసం ఉందని అన్నారు. మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గు ర్తింపు లభిస్తోందని, సమాజంలో మహిళలకు ఇబ్బందులు పెరిగిపోతున్నాయని, మహిళలను వేధించడానికి టెక్నాలజీ వాడుతున్నారని తెలిపారు. మహిళల పేరు మీద రేషన్ కార్డులు ఇచ్చాం : మన కుటుంబ సభ్యులపై జరిగే వేధింపులను ఎలా భావిస్తామో, ఇతర మహిళల విషయంలో కూడా అదే విధంగా స్పందించాలని సీఎం కోరారు. కాలేజీలు, కార్యాలయాలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, సినిమా హాళ్లు వంటి ప్రదేశాల్లో మహిళల భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని, మహిళలపై వేధింపులు జరిగితే నిర్లక్ష్యం చేయడం కూడా ఒక రకంగా నేరమే అని పేర్కొన్నారు. మహిళల పేరు మీద రేషన్ కార్డులు ఇచ్చామని, ఇళ్ల కేటాయింపులు మహిళల పేరుతో వస్తున్నాయని అన్నారు. లక్షలాది మహిళలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, మహిళలు తయారు చేసే ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్‌లో అమ్మే అవకాశం కల్పించామని వెల్లడించారు. తెలంగాణను మహిళలకు అత్యంత సురక్షిత రాష్ట్రం : హైటెక్ సిటీలో మహిళలకు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశామని, మహిళలు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసి ప్రభుత్వానికి అమ్మే అవకాశం కల్పించామని సీఎం తెలిపారు. తెలంగాణలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని, పెట్రోల్ బంకులను మహిళాలను నిర్వహించే అవకాశాలు తీసుకవచ్చామని గుర్తు చేశారు. వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో రాష్ట్రానికి మహిళా యూనివర్సిటీ తీసుకువచ్చామని తెలిపారు. జిల్లాల్లో మహిళా కలెక్టర్లు, ప్రభుత్వంలో ముఖ్య పదవుల్లో మహిళలకు ప్రధాన పాత్రను కల్పించామని, తెలంగాణను మహిళలకు అత్యంత సురక్షిత రాష్ట్రంగా తీర్చిద్దామమని అన్నారు. మహిళలు చదువుకొని, ఉద్యోగాలు చేసి ఆర్థికంగా ఎదగాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని వివరించారు. "మహిళల ప్రాధాన్యం గుర్తించి కాంగ్రెస్ పార్టీలో పదవులు ఇస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టింది. మనల్ని మనం సవరించుకోవాలి. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం. సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు పెరుగుతున్నాయి. మహిళలు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రభుత్వానికి మహిళలపై సంపూర్ణమైన విశ్వాసం ఉంది. మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది"– రేవంత్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి.

### సరైన పాలసీలు, విజన్‌తో– ఎలక్ట్రిక్ మొబిలిటీలో

## చైనాతో భారత్ పోటీ పడగలదు



**న్యూ ఢిల్లీ :** సరైన విధానాలు, విజన్‌తో భారత్ ఎలక్ట్రిక్ మొబిలిటీలో చైనాతో పోటీ పడగలదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాం ధీ తెలిపారు. యుద్ధాలు ఎక్కువగా చైనా ఆధి పత్యం చెలాయించే బ్యాటరీ ఆప్టిక్స్, ఎలక్ట్రిక్ మోటార్లు (సాంకేతికత) వైపునకు వేగంగా మారుతున్నాయని అన్నారు. కేరళ తిరువ నంతపురంలోని టెక్నో పార్క్‌లో ఐటీ ఉద్యో గులతో జరిగిన సమావేశంలో ఈ మేరకు రాహుల్ వ్యాఖ్యానించారు. అలాగే రష్యా– ఉక్రెయిన్ యుద్ధం, ఇరాన్– యూఎస్, ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న వివాదాలను ఈ సందర్భంగా రాహుల్ ప్రస్తావించారు. "మీరు ఉక్రెయిన్‌కు వెళ్లి యుద్ధభూమిలో ఏమి జరుగుతుందో చూస్తే అసలు విషయం తెలుస్తుంది. సర్క్యులర్ మోషన్‌లో డ్రోన్లు విరుచుకుపడుతున్నాయి. ఇరాన్‌లో సైనికులు బ్యాటరీ ఆప్టిక్స్, ఎలక్ట్రిక్ మోటారుపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. ఈ సాంకేతికతలపై చైనా ఆధిపత్యం చెలాయిస్తోంది. అయితే సరైన విధానాలు, విజన్‌తో భారత్ ఎలక్ట్రిక్ మొబిలిటీ సర్క్యులర్ మోషన్‌లో చైనాతో పోటీ పడగలదు" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.




## దంచికొడుతున్న ఎండలు



**హైదరాబాద్, మార్చి 7:** తెలంగాణలో( మార్చి మొదటి వారం నుంచే ఎండలు దంచికొడుతున్నాయి. ఎండల తీవ్రత, ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్న పరిస్థితి. ఉదయం11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయట తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని భారత వాతావరణ విభాగం() అధికారులు కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 34 నుంచి40 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి.

### శాంతి బాటలో మావోయిస్టులు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో

## భారీగా లొంగుబాటు.

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర రాజకీయ మరియు భద్రతా చరిత్రలో ఒక కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోవడానికి సిద్ధమయ్యారు. సుమారు 126 మంది మావోయిస్టులు హింసా మార్గాన్ని వీడి, ప్రజాస్వామ్య మా ర్గంలోకి వస్తున్నట్లు అధికారిక వర్గాల సమాచారం. వీరంతా తమ వద్ద ఉన్న ఆయుధాలను ప్రభుత్వానికి అప్పగించి, జనజీవన స్రవంతిలో కలవ నున్నారు. ముఖ్యంగా దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం. రాష్ట్ర చరిత్రలోనే ఇంత పెద్ద సంఖ్యలో మా వోయిస్టులు ఒకేసారి లొంగిపోవడం ఇదే మొదటిసారి అని అధికారులు చెబుతున్నారు. ఈ పరిణామం రాష్ట్రంలో శాంతిభద్రతల పరంగా ఒక శుభపరిణామంగా భావిస్తున్నారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పునరావాసం కల్పించి, వారు సాధారణ జీవితం గడపడానికి అవసరమైన సహాయ సహకారాలను ప్రభుత్వం అందిం చనుంది. ఆయుధాలతో సహా వారు బయటకు రావడం మావోయిస్ట ఉద్యమానికి ఒక పెద్ద ఎదురుదెబ్బగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కీలకమైన అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్, బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మీడియా సమావేశం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా లొంగుబాటుకు సంబంధించిన పూర్తి వివరాలను, వారికి ప్రభుత్వం ప్రకటించే ప్యాకేజీలను ముఖ్యమంత్రి వివరించే అవకాశం ఉంది. ఈ భారీ లొంగుబాటుతో అడవి బాట పట్టిన వారు తిరిగి సొంత గూటికి చేరుకుంటుండటంతో వారి కుటుంబాల్లో ఆనందం వ్యక్తమవుతోంది.



## ముగిసిన ఫిరాయింపు

# ఎమ్మెల్యేల విచారణ



**హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో గత ఏడాది కాలంగా ప్రకంపనలు సృష్టిస్తున్న ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారం ఇప్పుడు క్లైమాక్స్ కి చేరుకుంది. బీఆర్ఎస్(దీ=హా) పార్టీ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం తుది విచారణను ముగించారు. సుప్రీ కోర్టు విధించిన గడువు నేటితో ముగియనుండటంతో, స్పీకర్ వెలువరించబోయే తీర్పుపై రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ప్రధానంగా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్లపై దాఖలైన పిటిషన్లపై నేడు స్పీకర్ ఛాంబర్ లో కీలక విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో పది మంది ఎమ్మెల్యేలను ప్రశ్నించారు స్పీకర్, అనంతరం 8 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చీట్ ఇచ్చారు. దానం, కడియం కేసులో తీర్పు రిజర్వ్ ఉంచారు. ఉభయ పక్షాల వాదనలు విన్న అనంతరం ఈ కేసులో కూడా విచారణ ముగిసినట్లు స్పీకర్ కార్యాలయం ప్రకటించింది.

## నా... మాట!

ఇయ్యాల మహిళా దినోత్సవ సంబరాలు అంబరాన్ని తాకనున్నాయి..
ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో,
అక్కడ దేవతలు కొలువై ఉంటారని అంటుంటాం..
కానీ ఇప్పటికి ఆడవాళ్ళని ఆటబొమ్మలా,
పిల్లలు కనే యంత్రంలా చూస్తున్నారు..
స్త్రీ స్వేచ్ఛగా జీవించలేక పోతుంది..
మానవ మృగాల విషపు కోరల్లో చిక్కుకుంది..
వరకట్నాపు మంటల్లో కాలిపోతుంది..
అత్త,మామ,ఆడబిడ్డల పోరులో,
కాలం గడుపుతుంది..
ఏందరో మహిళలు తాగుబోతు భర్తల వేధింపులను భరించలేక,వంటింట్లో కన్నీళ్ళతో ఎసర్లు పెడుతున్నారు..
ఆడది ఇంకా ఆకాశంలో సగం కాలేక,
సమానత్వ కోసం,ఆధిపత్య పాదాల కింద నలిగిపోతుంది..
రాజకీయంగా,ఆర్థికంగా,అవకాశాలు లేక,
కష్టాలను,కన్నీళ్లను కనిపియ్యకుండా,
బతుకు పోరాటం చేస్తుంది..
అమ్మవై,అక్కవై,చెల్లివై,అలీవై శాసించే నువ్వు,
ఈ ప్రపంచాన్ని జయించాలని కోరుకుంటూ
మాతృమూర్తులందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు..

పెద్దపల్లి రాజన్న... :9848174314

### తెలంగాణ మావోయిస్ట్ రాష్ట్ర కమిటీ

## అంతర్ధానమైంది



**హైదరాబాద్, మార్చి 7:** నేటితో తెలంగాణ మావోయిస్ట్ రాష్ట్ర కమిటీ అంతర్ధానమైంది డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. తెలంగాణకు చెందిన 7 మంది మావోయిస్టులు మాత్రమే మిగిలి ఉన్నారని, ఆ ఏడు మంది తెలంగాణలో కాకుండా వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్నారని వెల్లడించారు. శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి ఏబీఎన్‌తో మాట్లాడుతూ.. 'మావోయిస్టు అగ్రనేత గణపతి అజ్ఞాతంలో ఉన్నారు. ఆయన అనారోగ్య కారణాలతో అజ్ఞాతంలో ఉన్నట్టు సమాచారం ఉంది. లొంగిపోవాలని గణపతికి విజ్ఞప్తి చేస్తున్నాము. మావోయిస్టు అగ్ర నేతలు లొంగిపోవడంతో.. రాష్ట్ర కమిటీ నేతలు, కమిటీ సభ్యులు కూడా లొంగిపోవడానికి ముందుకు వస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను లొంగి పోవడానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు'. 130 మందిని వివిధ ప్రాంతాల నుండి తీసుకుని వచ్చాం. 130 మందిని ఒక చోట చేర్చడానికి మా డిపార్ట్‌మెంట్ తీవ్రం గా శ్రమించింది. లొంగిపోయిన మావోయిస్టులకు నిబంధనలకు అనుగుణంగా పునరావాసం కల్పిస్తాం' అని అన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు

**– కె. నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా**

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి సూర్యాపేట :అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్బంగా జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు జిల్లా లోని మహిళలందరికీ జిల్లా పోలీస్ శాఖ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సంధార్బంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ మహిళలకు గౌరవం మరియు సమాన అవకాశాలు లభించే సమాజంలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. నేటి తరం మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, క్రీడలు, రాజకీయ రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ సమాజ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో మరింత మంది మహిళలు ఆత్మవిశ్వాసం, పట్టుదల మరియు సంకల్పంతో ముందుకు రావాలని ఆకాంక్షించారు.మహిళల భద్రత మరియు రక్షణ విషయంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అవసరమైనప్పుడు మహిళలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, వారి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలలు మరియు గ్రామాల్లో షీ టీమ్, కళ జాత బృందం ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మహిళలు తమ హక్కులు, చట్టాలు మరియు భద్రతకు సంబంధించిన సేవలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ గారు సూచించారు. ప్రతి మహిళా తన హక్కులపై అవగాహన పెంపొందించుకుని ధైర్యంగా ముందుకు సాగుతూ తన లక్ష్యాలను సాధించాలని ఎస్పీ గారు పిలుపునిచ్చారు.

# మహిళ సోదరిమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు..

**– 26 మంది వికలాంగులకు స్కూటీలు పంపిణీ..**
**– ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట..**
**– పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు**
**– అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం రోజున పెద్దపల్లి**
**– మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై మహిళా**
**– సోదరిమణులను సన్మానించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ.చింతకుంట విజయరమణ రావు**





హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి పెద్దపల్లి :ముందుగా ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 10 లక్షల రూపాయలతో మున్సిపల్ వారు కొనుగోలు చేసిన మూడు ట్రాక్టర్ ట్రాలీలను ప్రారంభించి అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 40 లక్షల రూపాయలతో 26 మంది వికలాంగులకు టీ వీ ఎస్ జుపిటర్ స్కూటీలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు గారు.. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ...సృష్టికి మూలం అమ్మ అని మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆకాశంలో సగం అవకాశాల్లో సగం అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ. రేవంత్ రెడ్డి గారు మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా పని చేస్తున్నారని మహిళలను అన్ని రంగాల్లో రాణించడం జరుగుతుందని ప్రతి మహిళను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని అందుకు మహిళలకు అన్ని రంగాల్లో ముందుండి వారి ప్రతిభను గుర్తించి వారికి అవకాశాలను కల్పించడం జరుగుతుందని రాజకీయాల్లోనూ ప్రభుత్వపరంగా ఐపీఎస్ ఐఏఎస్ అధికారులుగా రాణిస్తున్నారని అన్నారు. మెప్మా సోదరీమణులకు ఈ సందర్భంగా మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుందని అన్నారు అనంతరం పెద్దపెల్లి మున్సిపల్ తరఫున పది లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన మూడు ట్రాక్టర్ ట్రాలీలను ప్రారంభించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ నుగిళ్ళ మల్లన్న, వైస్ చైర్ పర్సన్ ముస్కాన్ నాజ్, మున్సిపల్ కమిషనర్ మరియు కౌన్సిలర్లు మరియు వ్యవసాయ మార్కెట్ చైర్మన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణు గోపాల్, మున్సిపల్ అధికారులు, మెప్మా మహిళలు మరియు మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సామాజిక వర్గీయులను ఎస్టీల్లో కలపాలనే ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తాశీ

**– గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి శీను నాయక్**



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి విజయవాడ :కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అందులో భాగస్వాములు అయినటువంటి ప్రజాప్రతినిధులు పార్లమెంట్, అసెంబ్లీ, శాసనమండలి సమావేశాల్లో బీసీ సామాజిక వర్గీయులను ఎస్టీ జాబితాలో కలపాలని ప్రతిపాదన తెరపైకి తీసుకొస్తున్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా శాతం, రిజర్వేషన్ పరంగా, ఆర్థికపరంగా, బీసీ సామాజిక వర్గీయులు బలపడి యున్నారు. సుమారుగా ఏడు శాతం రిజర్వేషన్ ఉన్న ఎస్టీల్లో కలపాలని ప్రతిపాదన తీసుకురావడం పట్ల వ్యతిరేకిస్తున్నామని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ అన్నారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ జరిగిన అసెంబ్లీ, శాసనమండలి సమావేశాల్లో ప్రజా ప్రతినిధులు మరోసారి బిసి జాబితాలో ఎస్టీల్ని కలపాలని మాట్లాడారు,ఇది రాజ్యాంగబద్ధమైన ఎస్టీలకు ఉన్న రిజర్వేషన్లు హరించే విధంగా ఉందని దుయ్యబట్టారు. ఎస్టీలకు చెందిన ఏడుగురు ప్రజాప్రతినిధులు ఎస్టీల ఓట్ల చేత గెలుపొంది ఎస్టీల గురించి మాట్లాడకపోవడం చాలా బాధాకరమన్నారు. నైతికంగా వారి పదవులకు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎస్టీల గురించి మాట్లాడ లేనప్పుడు ఆ పదవులో ఉన్న ఒకటే లేకున్నా ఒకటే అన్నారు. ఆర్థికంగా, రాజకీయ సామాజికంగా ఎస్టీలు వెనుకబడి ఉన్నారని, ప్రభుత్వం అన్ని విధాలుగా ఎస్టీలను బలోపేతం చేసిన తర్వాతే రిజర్వేషన్ల అంశం గురించి మాట్లాడాలని హెచ్చరించారు. కులాల మధ్య చిచ్చుపెట్టే విధంగా కూటమిలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధుల చేత మాట్లాడిస్తున్నారని, ఆ విధంగా చేయడం సమంజసం కాదన్నారు. ఇటువంటి ఆలోచనలు పునరావతం కాకుండా విజయవాడలో రాజకీయ, ఎస్టీ సంఘాల నాయకులను సమయత్వం చేసి రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పేదల కష్టాన్ని తీర్చడానికి ఉన్నది

**– ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**






హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) మార్చ్ 7:-ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లొ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సారథ్యంలో ప్రజల వద్దకే పాలనా అందిస్తున్నాం. ప్రజా ప్రభుత్వంలొ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే వ్యవస్థ కు స్వస్తి పలకుతూ కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకుంది..పోచారం గ్రామంలో ప్రజా సమస్యలను తెలుసుకుని తక్షణమే ప్రజలమధ్యనే పరిష్కారిస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. రైస్ మిల్, ప్లై వుడ్ కంపెనీ నుంచి వస్తున్న పొల్యూ షన్ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన గ్రామస్థులు పొల్యూషన్ బోర్డు అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రంగన్న పని తీరుపై హర్షం వ్యక్తం చెస్తున్నావ్ గ్రామస్థులు. ఇది ప్రజాప్రభుత్వం ప్రజలు కోరుకున్న ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు అయినా అందరం పని చేసేది ప్రజలకోసమే, ప్రజలకు ప్రతీ అధికారి జవాబుదారిగా ఉండాలి. ప్రభుత్వం అందిస్తున్న ప్రతీ సంక్షేమ పథకం పేద ప్రజలకు అందేల చూడటం అధికారుల బాధ్యతనే, గ్రామాలలో అండర్ డ్రైనేజి వ్యవస్తను మెరుగుపరచాలి. గ్రామాలలో క్రమం తప్పకుండ సానిటైజింగ్ చేయాలి. అధికారులు అర్హులైన ప్రతీ ఒక్కరిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను అందించాలి. అని ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వేడుకగా సూర్య విక్రమాదిత్య సాక్షి ల వివాహమహోత్సవం



హైదరాబాద్, మార్చి 07:శంషాబాద్ జిఎంఆర్ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య – సాక్షి ల వివాహ వేడుక అత్యంత వైభవోపేతంగా జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులు, వివిధ పార్టీల నేతలు, శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు, సిరిసిల్ల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ గణేష్ గౌటే తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సూర్య విక్రమాదిత్య – సాక్షి లకు వివాహమహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.


# అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొండ దయానంద్



హైదరాబాద్, మార్చి 07: అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏ.ఐ.ఎఫ్.బి) తెలంగాణ రాష్ట్ర నూతన ప్రధాన కార్యదర్శిగా కొండ దయానంద్ ను రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుందని ఏ.ఐ.ఎఫ్.బి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం. జావేద్ లతీఫ్ ప్రకటించారు. హైదరాబాద్, ఏ.ఐ.ఎఫ్.బి రాష్ట్ర కార్యాలయంలో అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కమిటీ విస్తృతస్థాయి సమావేశం శనివారం ఎం. జావేద్ లతీఫ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎం. జావేద్ లతీఫ్ మాట్లాడుతూ ఏ.ఐ.ఎఫ్.బి రాజ్యాంగంలో లేని కన్వినర్ పోస్టును రాష్ట్ర కమిటీ అనుమతి లేకుండా జాతీయ ప్రధాన కార్యదర్శి జె. దేవరాజన్ ఇటీవలే హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో ప్రకటించారని, పార్టీ రాజ్యాంగంలో లేని ఈ కన్వినర్ పోస్టును రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా తీర్మానం చేసి రద్దు చేయడం జరిగిందన్నారు. మెజారిటి రాష్ట్ర కమిటీ సభ్యులు ?ఏ.ఐ. ఎఫ్. బి. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా. కొండా దయానంద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని, గత రాష్ట్ర మహాసభల్లో ఎన్నికైన రాష్ట్ర కమిటీ యాదవిధిగా కొనసాగుతుందని తెలిపారు. అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాష్ట్రంలో వేగంగా విస్తరిస్తుందని, ఇటీవలే రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఏ.ఐ.ఎఫ్.బి అభ్యర్థులు ఘన విజయం సాధించడం ఒక ఉదాహరణ అని అన్నారు. నూతనంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కొండ దయానంద్ తోపాటు పార్టీ నేతలంతా కలసికట్టుగా పని చేసి పార్టీ బలోపితానికి కృషి చేయాలనీ ఎం. జావేద్ లతీఫ్ కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టంగూరి బుచ్చి రెడ్డి, ఆర్థిక శాఖ కార్యదర్శి కె. నరేందర్, రాష్ట్ర కార్యదర్శి కృష్ణ మూర్తి , నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు పరంగి రాము, సాగి అజిత్ కుమార్ రావు, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి శేఖర్, రాష్ట్ర కమిటీ సభ్యులు సాగి అజిత్ కుమార్ రావు, లు పాల్గొన్నారు.

# మహిళలకు సమాన అవకాశాలు అవసరం

## శ్రీ వేంకటేశ్వర విద్యా సంస్థల ముఖ్య సలహాదారు పమ్మి సునీత



హైదరాబాద్, మార్చి 07: జనాభాలో సగభాగమైన మహిళలకు పురుషులతోసమానంగా అన్నింటిలోనూ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని శ్రీ వేంకటేశ్వర విద్యా సంస్థల ముఖ్య సలహాదారు పమ్మి సునీత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నారాయణగూడ లోని శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లంకా భవానీ అధ్యక్షతన మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పమ్మి సునీత ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. మహిళల్లో ప్రతిభావంతులైన వారు చాలా ఉన్నారని, వారికి ప్రభుత్వాలు తగిన గుర్తింపు ఇవ్వాలిసన అవసరం ఉందన్నారు. మహిళా సాధికారతతోనే వారి సమస్యలు పరిష్కారం కాగలవని, స్త్రీలు శక్తివంతులైనప్పుడే అన్ని రంగాల్లో రాణించగలరని అన్నారు. మహిళలు అబలలు కాదని వారు తలచుకుంటే ఏదైనా చేయగలరని విశ్వాసం వ్యక్తం చేశారు. మహిళలు ఆర్థిక, సామాజిక రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆమె పిలుపునిచ్చారు. ఉన్నత శిఖరాలకు చేరుకున్న మహిళలను నేటి విద్యార్థినులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందితే కుటుంబంతో పాటు రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆధునిక జీవన విధానంలో మహిళలకు బాధ్యతలు పెరుగుతున్నాయని, మహిళలను అర్థం చేసుకుని వారికి తగిన సహాయ సహాకారాలు అందించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న పలువురు మహిళలను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించి అభినందించారు. గీతా ప్రకాష్ నాయుడు, పి.శిరీష, మట్టే వినోద, భారతి కల్యాణ్ దుర్గ, గీత, జి. వేంకటేశ్వర్లు, కేశిరాజు కామేష్, తదితరులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# ఇబ్రహీంపట్నంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- మహిళా పోలీసులు,మహిళా అధికారులకు ఇందిరమ్మ చీరలను పంపణి చేసిన ఎమ్మెల్యే





(హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) మార్చ్ 7:-ఇబ్రహీంపట్నం పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలుఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, మహిళలకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా మహిళల సంక్షేమం, సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పలు కార్యక్రమాలను ఆయన వివరించారు. మహిళలు సమాజ అబివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసి వారిని సన్మానించారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ప్రభుత్వం ఎల్లప్పుడూ మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సం ఘాల సభ్యులు స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..మహిళ తల్లులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. మహిళలు శక్తి స్వరూపాలు - మహిళల సాధికారతే లక్ష్యం. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పిఠ వేస్తుంది మహిళ సంఘాల ద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నాం. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం మహిళా సంఘాల ద్వారా రుణాలను అందిస్తున్నాం. మహిళల గౌరవం, సమాన హక్కులే మా ప్రభుత్వ లక్ష్యం. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో 561 సంఘాలలో 5653 మంది సభ్యులు ఉన్నారు. మున్సిపాలిటీలో 87 సంఘాలకు 19,81,776 వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగింది. 98 సంఘాలకు మార్చి 2026 నాటికి 15,58,00,000 రూపాయల రుణాలను ఇవ్వడం జరిగింది. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఆడబిడ్డ కు ఇందిరమ్మ చీరాలను అందిస్తున్నాం.మహిళలను కోటీశ్వర్లను చేయడమే మా లక్ష్యం. మహిళల కృషితోనే సమాజం ముం దుకు సాగుతుంది. అభివృద్ధి పథంలో మహిళల పాత్ర అమూల్యం..మహిళలు ముందుకు వస్తేనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుంది అని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలియజేశారు.

## మహేశ్వరం నియోజకవర్గం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



(హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) మార్చ్ 7:-మహేశ్వరం నియోజకవర్గంలోని ఆవేర్ భగవతీపురంలో ఉన్న ఆవేర్ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ మాధవన్ జీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల నిర్వాహకులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికి, షాల్ కప్పి సత్కరించి బొకేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ యాజమాన్యం విద్యార్థులు, కందుకూరు మండల అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్, లక్ష్మీ నరసింహ రెడ్డి, సామ ప్రకాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సామ మహేంద్ర రెడ్డి, ఉప సర్పంచ్ జాపాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

- సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం అని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు





(హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) మార్చ్ 7:ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా నియోజకవర్గం బి బ్లాక్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ కి చెందిన పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీకి చెందిన అబ్దుల్లాపూర్మెట్ మండల్ కి చెందిన 41 మంది 16 లక్షల 98000 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందజేయడం జరిగింది. మాకు సహకరించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏ ఎం సీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి, మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతున్నాయని తెలియజేశారు. కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ చారి , కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి కొత్త కురుమ మంగమ్మ మాజీ జెడ్పిటిసి దాస్ గౌడ్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ సీనియర్ నాయకులు రాజు నాయక్, రాగ్యానాయక్ స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మంచాల గ్రామంలో మహిళ అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు

- మంచాల గ్రామ సర్పంచ్ మానస వినయ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



(హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) మార్చ్ 7:-మంచాల గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి , మహిళలందరూ ఆటపాటలతో సందడి చేశారు, మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు , మహిళల గొప్పతనం గురించి మాటాడుకున్నారు, ఈ కార్యక్ర మంలో పాల్గొన్న గ్రామ మహిళలకు, గ్రామ మహిళా పాలకవర్గం , ఎంపీఓ కి ,గవర్నమెంట్ స్కూల్ టీచర్లకు, ఆశ వర్కర్లకు, అంగన్వాడి టీచర్లకు, డ్వాక్రా సంఘాల మహి ళలకు , మహిళా ఉద్యోగులకు సన్మానం చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మాటాడుతూ.. గ్రామంలో మహిళల అభివృద్ధి కోసం మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, మహిళ అనేది కేవలం ఒక వ్యక్తి కాదు ఆమె ఒక కుటుంబానికి బలం , సమాజానికి మార్గదర్శి, ఒక మహిళ నిలబడితే ఒక కుటుంబం నిలబడుతుందని, ఒక మహిళ ఎదిగితే ఒక గ్రామం ఎదుగుతుందని,గ్రామంలో ప్రతి మహిళను గౌరవించి వారి కష్టాన్ని గుర్తుంచుకోవాలని చెప్పారు, మహిళను గౌరవించే సమాజమే నిజంగా అభివృద్ధి చెందుతుంది. అని మంచాల సర్పంచ్ మనసా విజయ్ అన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో మహిళా అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు

- మహిళలు అన్ని రంగాలలో రాణించి, మహిళా దినోత్సవం అని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు





(హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) మార్చ్ 7:-రంగారెడ్డి జిల్లా శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, జిల్లా గజిటెడ్ ఆఫీసర్సు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడకల్లో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. మార్పు అనేది ఇంటి నుండే ప్రారంభం కావాలని అన్నారు. విశ్వంలో చాలా గ్రహాలు ఉన్నాయని, భూమి పైన మాత్రమే ప్రాణం ఉన్న జీవులు జీవిస్తున్నాయని, అందులో మానవ జీవితం చాలా ఉత్తమమైందని తెలిపారు. పురుషులు, స్త్రీల కంటే ముందు మనం మనుషులం, ఆడ,మగా కలిసి ప్రయాణిస్తేనే అర్థం, పరమార్థం, స్త్రీ పురుషులిద్దరు ఒక బండికి జోడేద్దులుగా ప్రయాణం చేసినప్పుడే సమాజంలో ముందుకు వెళ్ళడం జరుగుతుందన్నారు. కుటుంబానికి మూలం కుటుంబంలో ఉన్న మహిళా అని, కుటుంబంలోని ప్రతి విషయంలో మహిళ సమతుల్యత కలిగి ఉంటుందని అన్నారు. మనందరికీ అమ్మే మొదటి దైవం, మానందరిని ముందుండి నడిపిస్తుందని తెలిపారు. పాత కాలంలో మహిళల పట్ల వివక్షత ఉండేదని, కొన్ని ప్రాంతాల్లో నేటికీ మహిళలను తక్కువగా చూడటం జరుగుచున్నదని, ఇప్పుడిప్పుడే మహిళలకు చదువుపరంగా, ఆర్థికపరమైన విషయాలలో సమానంగా అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. మారుతున్న నేటి కాలంలో అక్షరాస్యత టెక్నాలజీ పెరగడం ద్వారా ఈ వివక్ష తగ్గిందని అన్నారు. అబ్బాయిలను అమ్మయిలను సమానంగా పెంచాలని, పిల్లలకు విలువలతో కూడిన విషయాలు నేర్పించాలని అన్నారు. కుటుంబం, కుటుంబంలోని బంధాలు, విలువలు మర్చి పోకుండా ఉన్నప్పుడే సమాజాన్ని కాపాడుకోగలమని అన్నారు. మహి ళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం మహిళలకు అందించే ప్రతిఫలాలను మహిళలు అందిపుచ్చుకునేలా ప్రభుత్వరంగంలో ఉన్న మనందరం కృషి చేయాలన్నారు. జిల్లాలో 1/3 వంతు మహిళా అధికారులు పని చేస్తున్నారని, అందరూ బాగా పని చేస్తూ జిల్లాను ముందుకు తీసుకెళ్లడంలో మహిళా అధికారుల సహకారం ఎంతైన ఉందని తెలిపారు. మహిళలు ఏదైన సాధించగలరని తెలిపారు. అనంతరం జిల్లా అధికారులకు, ఉత్తమ మహిళా సిబ్బందికి, ఆటల పోటీలలో గెలుపొందిన మహళలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, పిడి డీఆర్డీఏ శ్రీలత, ఎస్.సి.కార్పొరేషన్ ఈడీ పద్మావతి, మత్సశాఖ అధికారి పూర్ణిమ, అడిషనల్ పిడి సుభాషిణి, డీఎంహెచ్ఓ లలిత దేవి, రంగారెడ్డి టీజీవోస్ అసోసియేషన్, ప్రెసిడెంట్ డాక్టర్ రామారావు, శాంతి శ్రీ,, రేవతి, అలివేలు, మహేశ్వరి, బాలేశ్వరి, రాణి, జ్యోత్స్న, కలెక్టరేట్ మహిళా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ పి వి టీకా కార్యక్రమానికి సంబంధించి పోస్టర్ విడుదల





(హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) మార్చ్ 7:-శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, హేచ్ పి వి టీకా కార్యక్రమానికి సంబంధించిన అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో విడుదల చేశారు. బాలికల సంరక్షణ కోసం నిర్వహించనున్న హెచ్ పి వి టి కా కార్యక్రమాన్ని ఆదివారం బుద్వేల్ రాజేంద్రనగర్లో జిల్లా కలెక్టర్ ప్రారంభించనున్నారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలిత దేవి తెలిపారు. ఈ టీకా కార్యక్రమం జిల్లా వైద్యమరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతుందని జిల్లాలోని బాలికలు సర్వైకల్ క్యాన్సర్( గర్భాశయం ముఖ క్యాన్సర్ )నుండి రక్షించడానికి ఈ హేచ్ పి వి టీకా ఇవ్వబడుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు. జిల్లాలో ఈ టీకా జిల్లా ఆస్పత్రికి కొండాపూర్, ఏరియా ఆసుపత్రి వనస్థలిపురం,కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు , షాద్నగర్ ,చేవెళ్ల ,శంషాబాద్ ,రాజేంద్రనగర్ ,మహేశ్వరం ,హయత్ నగర్ లో అందుబాటులో ఉంటుందని తెలిపారు .ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ వాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించ బడుతుందని తెలిపారు.14 సంవత్సరాల వయసు గల బాలికలు ఈ టీకా కోసం అర్హులు.ఈ టీకా తీసుకోవడానికి బాలికలు తల్లిదండ్రులతో పాటు ఆధార్ కార్డు తీసుకురావాలని తెలిపారు. హెచ్ పి వి టీకా వల్ల గర్భాశయ ముఖ క్యాన్సర్ నుండి రక్షణ కల్పిస్తుందని,భవిష్యత్తులో మహిళల ఆరోగ్యాన్ని కాపాడుటలో కీలకపాత్ర పోషిస్తుంది.ఇది సురక్షితమైనది, ప్రభావంతమైన టీకా అని తెలిపారు .చిన్న వయసులో టీకా తీసుకోవడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు. జిల్లాలోని అర్హత కలిగిన ఈ బాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సమీప టీకా కేంద్రాల్లో హెచ్ పి వి టీకా తీసుకోవాలని జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ షీబా హయత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# ఈ నెలాఖరులోగా లక్ష ఇళ్ల ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు

- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను గుర్తించండి
- ప్రజా పాలన- ప్రగతి నివేదిక కార్యాచరణపై
- జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్లతో మంత్రి పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మార్చ్ 7:-**రాష్ట్రంలో ప్రతి పేదవాడి ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలిచేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేతృత్వంలో ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తోందని, ఈ పథకం ఒక బెంచ్ మార్క్‌గా నిలవబోతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వెల్లడించారు. ఈ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటివరకు 3.60 లక్షల ఇండ్లను మంజూరు చేయగా ఇందులో లక్ష ఇండ్లకు ఈనెల 31వ తేదీలోగా గృహప్రవేశాలు జరుగనున్నాయని తెలిపారు. ఇందుకోసం త్వరలోనే గృహ ప్రవేశాలకు అనుకూలమైన తేదీలను అధికారికంగా తెలియజేస్తామని తెలిపారు. ఇండ్లు మంజూరు చేసిన తర్వాత కూడా కొన్ని గ్రామాల్లో ఇప్పటికీ పూరిగుడిసెలు కనిపిస్తున్నాయని, అటువంటి కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి



ఇళ్ల నిర్మాణంలో చేర్చాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చే ప్రతి ఇల్లు నిజంగా అవసరమైన వారికి చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయం నుంచి ప్రజా పాలన- ప్రగతి నివేదిక 99 రోజుల్లో చేపట్టవలసిన కార్యాచరణపై జిల్లా హౌసింగ్ పీడీలతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన 99 రోజుల కార్యా రణ ప్రణాళికలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యంతో చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మంజూరు చేసిన ఇండ్లలో 20 శాతం వరకు గ్రౌండింగ్ కాలేదని అలాంటి ఇళ్లకు సంబంధించి లబ్ధిదారుల సమ్మతి తీసుకుని స్థానిక ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీల సూచనలతో మార్చి 31 లోపు అన్ని ఇండ్లు గ్రౌండింగ్ అయ్యేలా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రిగారు స్పష్టం చేశారు.ప్రస్తుతం నిర్మాణం పూర్తికి దగ్గరగా ఉన్న ఇళ్లను సమర్థంగా సమన్వయం చేసుకొని జూన్ చివరినాటికి పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఏప్రిల్ నెలలో రెండవ దశ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేనాటికి మొదటి దశ ఇందిరమ్మ ఇండ్లు కొలిక్కి రావాలని సూచించారు. ఇండ్ల నిర్మాణంలో ఉపయోగించే నిర్మాణ సామగ్రి ధరలు పెరగడం వల్ల లబ్ధిదారులపై అదనపు భారం పడకుండా జిల్లా స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలు చురుకుగా పనిచేయాలని మంత్రి సూచించారు. అవసరమైతే జిల్లా కలెక్టర్లతో కలిసి సమీక్షించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇటుకల సరఫరా పెంచేందుకు స్థానికంగా ఎస్ హెచ్ జి మహిళా సంఘాల ద్వారా బ్రిక్ యూనిట్లను ప్రోత్సహించాలని మంత్రి తెలిపారు. అవసరమైతే ప్రతి మండలంలో ఒకటి లేదా రెండు యూనిట్లు ఏర్పాటు చేయడం ద్వారా సరఫరా పెరిగి ధరలు నియంత్రణలో ఉండే అవకాశముందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచిత ఇసుక పంపిణీ చేస్తుందని లబ్ధిదారులకు ఎక్కడా సమస్య రాకుండా ఈ ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో కొన్ని చోట్ల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి ఒకటి లేదా రెండు విడతల చెల్లింపులు చేసిన తర్వాత వివిధ కారణాలతో చెల్లింపులు నిలిపివేయడం సరికాదన్నారు. ఇటువంటి చెల్లింపులను తక్షణమే క్లియర్ చేయాలని లేని పక్షంలో అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని హెచ్చరించారు. ఏప్రిల్ నెల నుంచి మంజూరు చేసే రెండవ విడతలో ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. నిజమైన లబ్ధిదారుల ఇళ్లు ఎక్కడా ఆగిపోకుండా చూసుకోవాలని ఆదేశించారు.

ఏ స్థాయిలో నిర్మాణంలో ఉన్నాడబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారుల ఎంపికను కూడా మార్చి 31 లోపు పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. ఇళ్ల స్థలం లేని పేద కుటుంబాలకు ఈ ఇండ్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఏ సంక్షేమ పథకం విజయవంతం కావాలంటే ముఖ్యమంత్రి, మంత్రి, కార్యదర్శి మాత్రమే ప్రయత్నించడం సరిపోదని, ఆ శాఖలోని ప్రతి అధికారి ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా పనిచేసినప్పుడే అది సాధ్యమవుతుందని మంత్రి పేర్కొన్నారు. అధికారుల సమిష్టి కృషి వల్లే రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం దేశంలోనే ఉత్తమ పథకాలలో ఒకటిగా నిలిచిందని మంత్రి తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవితం అందించే గొప్ప సంక్షేమ కార్యక్రమమని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం, అధికారులు భాగస్వాములుగా ఉండటం గర్వకారణమని, ప్రజల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావడానికి ప్రతి అధికారి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని హౌసింగ్ రంగంలో విజయవంతం చేయడానికి అధికారులు పూర్తి స్థాయిలో కృషి చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హౌసింగ్ కార్యదర్శి విపి గౌతమ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధి మహిళా సాధికారత తోనే సాధ్యం




**హైదరాబాద్, మార్చి 07:** మహిళా సాధికారత సాధించకుండా దేశ ప్రగతిని ఊహించలేమని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు.మహిళలను గౌరవించని సమాజం పురోగతి సాధించలేదని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు డాక్టర్ దుండ్ర కుమారస్వామి అన్నారు.శనివారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైటెక్ సిటీ సైబర్ గేట్‌వే లో బ్లిస్ వర్క్ ఫ్యూచర్ ఆఫ్ హోప్ ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు పురస్కార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో డాక్టర్ వకులాభరణం కృష్ణమోహన్ రావు ముఖ్యఅతిథిగా, కార్యక్రమం ప్రధాన నిర్వహకుడిగా దుండ్ర కుమారస్వామి విశిష్ట అతిథిగా, ఆర్పి పట్నాయక్, వివిధ రంగాల చెందిన ప్రముఖులు , డాక్టర్ వినయ్ పాండురంగ తదితరులు డాక్టర్ హరికుమార్అతిథులుగా పాల్గొన్నారు. కార్యాలయంలో ఘనంగా ఉత్సవం నిర్వహించబడింది.ఈ సందర్భంగా హైదరాబాద్ నగరంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న 25 మంది మహిళా మూర్తులకు పురస్కారాలు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో డాక్టర్ వకుళాభరణం ప్రసంగిస్తూ, సనాతనంగా మహిళలను గౌరవించడం కొనసాగుతున్నప్పటికీ ఆధునిక వ్యవస్థలో క్రైమ్ రేటు పెరగడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం స్త్రీల పట్ల ఆందోళన కలిగించే సంఘటనలు పెరిగాయని ఎన్సీఆర్‌బీ నివేదికలో పేర్కొనబడడం విచారకరమని అన్నారు. ఈ పరిణామాలు సమాజానికి మంచిది కాదని ఆయన అన్నారు.జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, దుండ్ర కుమారస్వామి మాట్లా డుతూ, మహిళల అభివృద్ధి జరిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, దేశం కూడా అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. మహిళల సాధికారత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు.

ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్. పి. పట్నాయక్ ప్రసంగిస్తూ, స్త్రీ తల్లిగా, అమ్మమ్మగా వివిధ రూపాలలో మన జీవితాల్లో ఉండే అనుభూతి ఎంతో మాధుర్యమైనదని అన్నారు. స్త్రీని గౌరవించడంలో తల్లిని చూడాలని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధావాణి, డాక్టర్ లక్ష్మీ, డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ భాటియా, విద్యాసంస్థల అధినేత మేఘన, ప్రముఖ సినీనటి కైరా అద్వానీ, సింగర్ మమత, డాక్టర్ రమాదేవి, ప్రొఫెసర్ రేఖా దయాల్, శశిబాల రామ్మోహన్ రావు, ప్రముఖ రచయిత్రి పవిత్ర సింధూరన్, ప్రముఖ తమిళ నటి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మార్చ్ 7:-**షేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ మాజి కార్పొరేటర్ బొబ్బ నవతా రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమెన్స్ డే వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలను సన్మానిస్తూ వారి సేవలను కొనియాడారు. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళల శక్తి, సామర్థ్యాన్ని గుర్తిస్తూ సమాజ నిర్మాణంలో వారు చేస్తున్న కృషి ఎంతో గొప్పదని కేటీఆర్ అభినందించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, తమ ప్రతిభను నిరూపించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగగా, మహిళలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## ఐఐటి టాలెంట్ టెస్టుల్లో రేసోనన్స్ విద్యార్థుల ప్రభంజనం



**హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి) :** హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన భవన్లో చుక్క లక్ష్మీబాయి(జూదీ) టాలెంట్ టెస్ట్ అవార్డు ప్రదానోత్సవంలో మండల కేంద్రంలోని స్థానిక రెసోనన్స్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో సంఘని సహస్ర రెండవ ర్యాంక్ ,మిట్ట కోల వర్షిత ఎనిమిదవ ర్యాంక్, పులిపాటి నియాన్స్ నాయుడు తొమ్మిదవ ర్యాంక్ సాధించారని రీసోనన్స్ పాఠశాల కరస్పాండెంట్ శిరం శెట్టి వెంకన్న, ప్రిన్సిపల్ పాల బిందెల శ్రీనివాస్ తెలిపారు ముందు ముందు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఐఐటి ఫౌండేషన్ విద్యను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## స్టాండ్ విత్ హర్" క్యాంపెయిన్ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మార్చ్ 7:-** సమాజంలో మహిళల రక్షణ కోసం మగవారే బ్రాండ్ అంబాసిడర్లుగా నిలబడాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఫిర్యాదులు, కేసుల నమోదుతో పాటు మహిళల భద్రతను ఒక సామాజిక బాధ్యతగానూ భావిం చాలన్నారు. ఆడపిల్లలను ఎవరైనా ఇబ్బందికి గురిచేసినప్పుడు నిలబడి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని యువతకు ముఖ్యమంత్రి సూచించారు. వేధింపులను చూసి చూడనట్టు ఉండటం కూడా నేరాన్ని ప్రోత్సహించడమే అవుతుందని హితవుపలికారు. సొంత కుటుంబ సభ్యులకు ఎక్కడైనా వేధింపులు ఎదురైతే ఏ విధంగా స్పందిస్తామో, ఇతర ఆడపిల్లల విషయంలోనూ అదే తీరుగా ఆలోచించాలన్నారు. హైదరాబాద్ జేఎన్‌టీయూ క్యాంపస్ ఆడిటోరియంలో తెలంగాణ పోలీస్ మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన "స్టాండ్ విత్ హర్" క్యాంపెయిన్ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. క్యాంపెయిన్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. మహిళల భద్రత, గౌరవం, సమానత్వాన్ని కాపాడడంలో పురుషులు బాధ్యతాయుతమైన పాత్ర పోషించాల్సిన అవసరాన్ని తెలియజేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిన విమెన్ సేఫ్టీ విభాగాన్ని ముఖ్యమంత్రి అభినందించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మహిళల భద్రతతో పాటు వారి ఆర్థిక స్వావలంబన కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంలో కేవలం కార్యక్రమాల నిర్వహణతో బాధ్యత తీరిపోయినట్టు కాదు. మహిళను శక్తితో పోల్చుతాం. మహిళలను కుటుంబ గౌరవంగా భావిస్తాం. అలాంటిది మహిళలు నిత్యం అభద్రతా భావంతో బయటికి వెళ్లాల్సిన పరిస్థితులు ఉండకూడదు. ఈ దుస్థితిని నివారించేలా మనల్ని మనం సవరించుకోవాల్సిన సమయం వచ్చింది. ఒక మహిళ సారథ్యంలో ఉన్న పార్టీ ఇప్పుడు తెలంగాణలో ప్రభుత్వాన్ని నడుపుతోంది. దేశ స్వతంత్రానికి ముందు, ఆ తర్వాత కూడా మహిళలకు కీలక పదవులు, బాధ్యతలు కట్టబెట్టిన చరిత్ర మా పార్టీకి ఉంది. నాడు తెలంగాణ ఏర్పాటులోనూ మహిళామణులే కీలకంగా వ్యవహరించారు. మహిళల శక్తిసామర్థ్యాల పట్ల మా ప్రభుత్వానికి బలమైన నమ్మకం ఉంది. ప్రస్తుతం తెలంగాణ పోలీస్ శాఖలోని కీలక విభాగాలకు, ప్రభుత్వంలోని ముఖ్యమైన శాఖలకు మహిళలే అధికారిణులుగా ఉన్నారు. ఆడబిడ్డలు సామాజికంగా, ఆర్థికంగా బలోపేతమైతేనే ఆ రాష్ట్రం లేదా దేశం పురోగతి సాధించినట్టుగా భావించాలి. తెలంగాణలో ఓవైపు మహిళా భద్రతకు ప్రాధాన్యం ఇస్తూనే, ఆర్థిక స్వావలంబన దిశగా మహిళ కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నాం. ఇందిరమ్మ ఇండ్లు, వడ్డీలేని రుణాలు మహిళల పేరుమీదే ఇస్తున్నాం. సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు, ఆర్టీసీ బస్సులకు వారిని యజమానులుగా చేస్తున్నాం. తెలంగాణ గ్రామీణ మహిళలు తయారు చేసే ఉత్పత్తులను అంతర్జాతీయంగా విక్రయించేలా అమెజాన్ వంటి సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం. మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నాం. తెలంగాణ రాష్ట్రానికి ఆడబిడ్డనే స్ఫూర్తిగా ఉండాలని 'తెలంగాణ తల్లి' మూర్తులను ప్రతిష్టించుకున్నాం. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లక్ష్య సాధనలో మహిళల ముందడుగే కీలకం. మహిళలు ఆర్థిక ప్రగతి సాధించడంతోనే తెలంగాణ రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతుంది. మహిళలకు సంపూర్ణ భద్రత కల్పించడంతోనే ఇవన్నీ నెరవేరుతాయి. గతంలో కొన్ని ప్రాంతాల్లోనో, బహిరంగ ప్రదేశాల్లో మహిళలకు వేధింపులు ఎదురయ్యేవి. కానీ ఈరోజుల్లో ఫిజికల్ క్రైమ్ కంటే ఆన్‌లైన్ క్రైమ్ పెరిగిపోయింది. డీప్ ఫేక్ వీడియోలు తయారు చేస్తున్నారు. వీటిని నియంత్రించడానికి తెలంగాణ సైబర్ క్రైమ్ విభాగాన్ని కూడా పటిష్టం చేశాం.

ఏదైనా జరిగినప్పుడు అమ్మాయిదే తప్పు అని నిందలు వేసే చెడు సంప్రదాయాన్ని మనం వదులుకోవాలి. ఇబ్బందుల్లో ఉన్న మహిళల కోసం 'స్టాండ్ విత్ హర్' అనే నినాదం తీసుకొని వారికి అండగా నిలబడాలి" అని ముఖ్యమంత్రి అన్నారు.

స్టాండ్ విత్ హర్ క్యాంపెయిన్ ప్రారంభ కార్యక్రమంలో సీఎం మాజీ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి, విమెన్ సేఫ్టీ విభాగం అడిషనల్ డీజీపీ చారు సిన్హా, సినీ నటుడు సాయి ధరమ్ తేజ్, పలువురు పోలీస్ ఉన్నతాధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# సింగరేణి ఎగ్జిక్యూటివ్‌ల సమస్యలు పరిష్కరించాలి'



**లరుద్రంపూర్, మార్చి 07 :** సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి ఎగ్జిక్యూటివ్‌ల సంఘం సీఎంఓఏఐ కొత్తగూడెం ఏరియా అధ్యక్షుడు, వి కే ఓ సి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి.నరసింహారావు, జనరల్ సెక్రెటరీ ఉపేందర్ బాబు సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతిని కోరారు. శనివారం సింగరేణి కొత్తగూడెం ఏరియా వెంకటేష్ ఖని ఓపెన్ కాస్ట్ లో బొగ్గు రవాణాను ప్రారంభించడానికి వచ్చిన సీఎండీని వారు కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోల్ ఇండియా లిమిటెడ్ () లో పనిచేస్తున్న ఎగ్జిక్యూటివ్‌లకు సమానంగా సింగరేణి ఎగ్జిక్యూటివ్‌లకు కూడా పే అప్‌గ్రేడేషన్ అమలు చేయాలన్నారు. అలాగే 2022--23, 2023--24 సంవత్సరాలకు సంబంధించిన పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే ను తక్షణమే చెల్లించాలని కోరారు.అదేవిధంగా సింగరేణి సంస్థలో పని చేస్తున్న సుమారు 2,300 మంది ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ప్రయోజనాలను చీజబొూ ఉద్యోగులకు ఇచ్చినట్లే వర్తింపజేయాలన్నారు. సెల్‌ఫోన్ రీయింబర్స్‌మెంట్, నూా--ణూా నిబంధనల్లో సవరణలు వంటి ఇతర ప్రయోజనాలు కూడా కోల్ ఇండియా స్థాయిలోనే సింగరేణి ఎగ్జిక్యూటివ్‌లకు అమలు చేయాలన్నారు. ఇంకా క్రమశిక్షణా చర్యల ప్రక్రియలో పారదర్శకత, సరళమైన విధానాలను అమలు చేయడంతో పాటు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్ సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి ఎగ్జిక్యూటివ్‌లకు సంబంధించిన ఈ సమస్యలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, సంస్థ ఉన్నతాధికారులు తక్షణం స్పందించి పరిష్కరించాలని సీఎంఓఏఐ ప్రతినిధులు కోరారు.

# 'మీ దోస్తుల సావుతోనైనా మారండి..' పోలీసు అధికారి గుండెల్ని మెలిపెట్టే మాటలు, హ్యాట్సాప్ సార్



ప్రస్తుత సమాజంలో యువత చెడు వ్యసనాల వైపు మళ్లుతున్న తీరు, దాని వల్ల జరుగుతున్న ప్రాణ నష్టంపై కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి మాట్లాడిన మాటలు కనువిప్పులా మారాయి. మద్యం మత్తులో యాక్సిడెంట్‌కు గురై ప్రాణాలు కోల్పోయిన ఓ యువకుడి అంతిమయాత్రలో ఆయన మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వటమే కాదు లక్షలాది మందిని ఆలోచింపజేస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. హనుమకొండ జిల్లా కాజీపేట పరిధిలో ఒక యువకుడు మద్యం మత్తులో రోడ్డు ప్రమాదానికి గురై మరణించగా.. అతని అంతిమయాత్రలో పాల్గొన్న ఏసీపీ ప్రశాంత్ రెడ్డి చేసిన ప్రసంగం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. సాధారణంగా ఖాకీ దుస్తుల్లో కఠినంగా కనిపించే ఒక పోలీస్ అధికారి.. ఒక తండ్రిలా, ఒక అన్నలా మారి ఆవేదనతో చేసిన హితబోధ అక్కడున్న వారి కళ్లను చెమర్చింది.నేటి యువతలో చాలామంది గంజాయి, మద్యం వంటి వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారని ఏసీపీ ఆందోళన వ్యక్తం చేశారు. 'క్షణకాలపు మత్తు కోసం జీవితాలను పణంగా పెడుతున్నారు. గంజాయి సేవించి, మద్యం మత్తులో అతివేగంగా వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. మీరు చనిపోతే నష్టపోయేది కేవలం మీ కుటుంబమే. మీ తల్లిదండ్రుల కన్నీళ్లకు సమాధానం ఎవరు చెబుతారు? వాళ్లు కూలీకి వెళ్లి కష్టపడి మిమ్మల్ని పెంచి పోషిస్తే మీరు చెడు వ్యసనాలకు బానిసలై యుక్త వయసులోనే చనిపోతున్నారు. నిన్ను అభివృద్ధి పథంలో నడిపించేవాడే నిజమైన స్నేహితుడు. మద్యం తాగమని, గంజాయి పీల్చమని ప్రేరేపించేవాడు స్నేహితుడు కాదు, వాడు నీ జీవితాన్ని నాశనం చేసే శత్రువు. అలాంటి చెడు స్నేహాలను వెంటనే వదులుకోండి. పుట్టినా.. సచ్చినా.. పార్టీల్లో గెలిచినా.. ఓడినా.. అన్నింటికీ తాగుడే అన్నట్లు తయారయ్యారు. చనిపోయిన మీ దోస్త్ శవాన్ని చూసైనా మీలో మార్పు రావాలి" అంటూ పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరి జీవితం ఎంతో విలువైనదని, పేదరికాన్ని జయించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలే తప్ప ఇలా అర్ధాంతరంగా తనువు చాలించకూడదని ఆయన హితవు పలికారు. 'మీ తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో మిమ్మల్ని పెంచారు. వారి కష్టాన్ని గుర్తించండి. జీవితం ఒక్కటే.. అది మళ్ళీ రాదు. క్రమశిక్షణతో బతకండి. అని ఆవేదనతో కూడిన సందేశాన్ని ఇచ్చారు. ఏసీపీ ప్రశాంత్ రెడ్డి మాట్లాడిన మాటల వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఒక పోలీస్ అధికారిగా శాంతిభద్రతలను కాపాడటమే కాకుండా.. సమాజం పట్ల బాధ్యతతో ఆయన చేసిన ఈ ప్రయత్నాన్ని నెటిజన్లు కొనియాడుతున్నారు. ప్రతి పోలీస్ అధికారి ఇలాగే స్పందిస్తే యువతలో మార్పు రావడం ఖాయమని కామెంట్స్ పెడుతున్నారు.

# భారీగా మావోయిస్టుల లొంగుబాటు



**హైదరాబాద్, మార్చి 7 :** మావోయిస్టుల లొంగుబాటు ప్రక్రియలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. శనివారం) పలువురు మావోయిస్టు అగ్ర నేతలు తెలంగాణ పోలీసులకు లొంగి పోయారు. ఏకంగా 124 మంది మావో యిస్టులు జనజీవన స్రవంతిలో కలిసేందుకు సిద్ధమయ్యారు. దేవ్‌జీకి చెందిన కమిటీ మొత్తం వారి ఆయుధాలతో.. పోలీసుల ఎదుట లొంగిపోయారు.ప్రభుత్వ పునరావాస పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, జనజీవన స్రవంతిలో చేరాలనే ఆకాంక్షే దీనికి కారణమని తెలుస్తోంది. ఈ లొంగుబాటు ప్రక్రియ ముగిసిన అనంతరం, ఈరోజు సాయంత్రం 4 గంటలకు తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా లొంగిపోయిన మావోయిస్టుల వివరాలను, వారికి రాష్ట్ర ప్రభుత్వం కల్పించే పునరావాస ప్యాకేజీలను సీఎం వివరించనున్నారు. ఒకేసారి 124 మంది మావోయిస్టులు సరెండర్ అవ్వడం రాష్ట్ర పోలీసు చరిత్రలో ఒక రికార్డు అని అధికారులు తెలిపారు.

# నేర్మటలో డ్రైనేజీ కాల్వల నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి'



**చండూరు, మార్చి 07 :** చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో మురుగు కాల్వల నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ కోరారు. శనివారం సిపిఎం ఆధ్వర్యంలో గ్రామంలో సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని 5వ వార్డు, 6వ వార్డు నుండి వచ్చే మురికి నీరు కాల్వల గుండా వచ్చి ఇండ్ల పక్కనే ఖాళీ స్థలంలోకి చేరడంతో ఆ వాసనకు ప్రజలు తట్టుకోలేక రోగాల బారిన పడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల తరచుగా సమస్యలు ఎదురవుతున్నట్లు చెప్పారు. ఈ విషయంపై పదే పదే ప్రజా ప్రతినిధులకు, అధికారులకు చెప్పినప్పటికీ రేపు మాపు అని కాలం వెళ్లదీస్తున్నట్లు దుయ్యబట్టారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డ్రైనేజీ కాల్వల నిర్మాణం, మరమ్మతు పనులు వెంటనే ప్రారంభించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి బల్లెం స్వామి, బుర్కల రాజ్ కుమార్, కట్ట రామలింగయ్య, శేఖర్, వెంకన్న, యాదయ్య, కలిమెర భిక్షమయ్య, చెనగోని నరసింహ, సోనగోని నరసింహ, గుయ్యని జంగయ్య, భిక్షం, సాయమ్మ, కర్నాటి సైదమ్మ, కర్నాటి ముత్తమ్మ, బొడ్డుపల్లి భిక్షమయ్య, కట్ట జానమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

# తెలంగాణ ఫార్మసీ కాలేజీలు ఫీజులు ఖరారు చేస్తూ విద్యాశాఖ జీవో



**హైదరాబాద్ :** తెలంగాణ ఫార్మసీ కాలేజీలు.. ఫీజులు ఖరారు చేస్తూ విద్యాశాఖ జీవోతెలంగాణలో బీఫార్మసీకి గరిష్ఠంగా రూ.1.21 లక్షలు, ఫార్మా డీ కోర్సు లకు అయితే రూ.1,37,500, బీఆర్క్ విద్యకు అయితే రూ.1.32 లక్ష లుగా అకాడమిక్ ఫీజు నిర్ణయించారు. ఈ మేరకు మూడు కోర్సులకు ఫీజులను ఖరారుచేస్తూ తాజాగా.. సర్కార్ జీవో జారీ చేసింది. తెలంగాణ ప్రవేశాలు, ఫీజుల నియంత్రణ కమిటీ (నూాఖీ=జ) పంపిన సిఫార్సులను ఆమోదిస్తూ రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు విడుదల చేసింది. బీఫార్మసీలో గత ఫీజులతో పోల్చితే 10–15 శాతం పెరిగాయి. గతంలో మూడు కాలే జీల్లో మాత్రమే రూ.లక్ష ఫీజు ఉండేది. ఈసారి ఆ కాలేజీల సంఖ్య ఆరుకు చేరింది. రాష్ట్రంలో 120 బీఫార్మసీ కాలేజీలు ఉండగా.. 103 కాలేజీల్లో ఫీజు రూ.50 వేలపైనే ఉంది. మరో 17 కాలేజీల్లో మాత్రమే రూ.45 వేల నుంచి రూ.49,500 మధ్య ఉండటం విశేషం.ఫార్మా డీలో గతంలో గరిష్ఠంగా రూ.1.25 లక్షల ఫీజు ఉండగా.. ఈసారి రూ.1,37,500కి పెరిగింది. తెలంగాణ వ్యాప్తంగా 79 ఫార్మా డీ కాలేజీలు ఉండగా ఆ కోర్సుకు కనిష్ఠ ఫీజు రూ.68 వేలుగా నిర్ణయించారు. మొత్తం 13 ఫార్మా డీ కళాశాలల్లో ఫీజు రూ.లక్ష, ఆపైగా డిసైడ్ చేశారు. బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ కాలేజీలు మట్నత్తం 8 ఉండగా అందులో అశోకా కళాశాలలో మాత్రమే ఫీజును రూ.1.32 లక్షలుగా నిర్ణయించారు. లక్ష ఫీజు దాటిన కాలేజీలు ఓసారి చూసినట్లయితే.. గురునానక్ టెక్నికల్ క్యాంపస్ 1.21 లక్షలు, జవీ= 1.10 లక్షలు , విష్ణు ఇన్‌స్టిట్యూట్ 1,06,400, సుల్తాన్ ఉలూమ్ 1,05,800, పుల్లారెడ్డి కాలేజ్ 1,02,600, గీతాంజలి కాలేజ్ 1,00,800, ఎస్.ఎన్.వనితా మహావిద్యాలయ రూ.లక్షగా ఫీజును నిర్ణయించారు.ఫార్మా డీలో గీతాంజలి కాలేజీ 1,37,500, గురు నానక్ క్యాంపస్ 1,37,500, శ్రీదత్త కాలేజీ 1,26,500, శ్రీ ఇందు ఆర్వీఆర్ 1.10 లక్షలు, సెయింట్ పీటర్స్ 1.10 లక్షలు, సుల్తాన్ ఉలూమ్ 1.10 లక్షలు, మల్లారెడ్డి కాలేజీ 1.10 లక్షలు, ఎస్.ఎన్. వనితా మహావిద్యాలయ 1.08 లక్షలుగా, తాళ్ల పద్మావతి 1.08 లక్షలు, భరత్ 1.07 లక్షలు, మల్లారెడ్డి ఫార్మసీ 1,02,600, సీఎంఆర్ లక్షగా ఫీజులను నిర్ణయించారు.

# తెలంగాణ: లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డులు.. ఎన్ని రూ.లక్షలంటే

**హైదరాబాద్, మార్చి 7 :** తెలంగాణలో మావోయిస్టుల లొంగుబాటు ప్రక్రియ కొనసాగుతోంది. కీలక నేతలు ఒక్కొక్కరుగా జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నారు. ఈ క్రమంలోనే శనివారం రోజున 130 మంది మావోయిస్టులు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో లొంగిపోయారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తమ ఆయుధాలను సరెండర్ చేశారు. తాజాగా లొంగిపోయినవారితో కలిపి ఇప్పటి వరకూ తెలంగాణలో 721 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు ప్రభుత్వం వెల్లడించింది. వారి నుంచి 266 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణకు చెందిన ఏడుగురు మావోయిస్టులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టు అగ్రనేత గణపతి సహా అజ్ఞాతంలో ఉన్నవారు జనజీవన స్రవంతిలోకి రావాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టుల భద్రతతో పాటుగా ఆర్థిక భరోసా కల్పిస్తామని చెప్పారు.మరోవైపు లొంగిపోయిన మావోయిస్టులకు తెలంగాణ ప్రభుత్వం నగదు బహుమతి అందించనున్న సంగతి తెలిసిందే. జనజీవన స్రవంతిలో కలిసిన తర్వాత.. వారు జీవించేందుకు అవసరమైన ఆర్థిక సాయం అందించనుంది. తెలంగాణ ప్రభుత్వ పునరావాస విధానం ప్రకారం.. లొంగిపోయిన మావోయిస్టులకు వారి కేడర్ ఆధారంగా రివార్డు

# హైదరాబాద్‌లో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ గుట్టురట్టు.. టాస్క్ ఫోర్స్ మెరుపు దాడులు!



**హైదరాబాద్, మార్చి 07:** నగర ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతూ కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను తయారు చేస్తున్న ఒక భారీ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్ (లోని లాలాపేట పరిధిలో నిర్వహిస్తున్న ఒక గోడౌన్ పై టాస్క్ ఫోర్స్ సికింద్రాబాద్ జోన్, లాలాగూడ పోలీసులు సంయుక్తంగా మెరుపుదాడులు నిర్వహించారు. సికింద్రాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ బృందానికి అందిన ముందస్తు సమాచారంతో, లాలాగూడ పోలీసులతో కలిసి లాలాపేటలోని 'జానీ అల్లం వెల్లుల్లి పేస్ట్' గోడౌన్ పై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడిలో అత్యంత అపరిశుభ్రమైన వాతావారణంలో, ప్రమాదకర రసాయనాలను ఉపయోగించి అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.అల్లం, వెల్లుల్లి పేస్ట్ ఎక్కువ రోజులు నిల్వ ఉండాలని, రంగు మారకుండా ఉండటానికి నిందితులు ఎసిటిన్ యాసిడ్వంటి రసాయనాలు కలుపుతున్నట్లు తేలింది. ఈ సోదాల్లో దాదాపు 1,915 కిలోల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్, 30 కిలోల ఎసిటిక్ యాసిడ్, పేస్టు తయారీకి ఉపయోగించే యంత్రాలు, ఇతర ముడి సరుకులు, ప్యాకింగ్ మెటీరియల్ ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు నీలా వెంకటేశ్వర్లుతో పాటు మరో ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. మొత్తం నలుగురు నిందితులను తదుపరి విచారణ నిమిత్తం లాలాగూడ పోలీసులకు అప్పగించారు. నకిలీ బ్రాండ్ లేబుల్స్ తో ప్యాకింగ్ చేసి నగరాల్లోని పలు కిరాణా దుకాణాలకు సరఫరా చేస్తున్నారని పోలీసులు తెలిపారు.

# తుంగతుర్తిలో వాహనాలు వేలం ఎక్సైజ్ శాఖకు రూ.3.41 లక్షలు రాబడి



**తుంగతుర్తి, మార్చి 07 :** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో శనివారం సర్కిల్ పరిధిలోని సారాయి కేసుల్లో పట్టుబడిన వాహనాలకు డీటీఎఫ్ ఎక్సైజ్ సీఐ స్టీఫెన్ సన్, సీఐ రజిత ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రజిత మాట్లాడుతూ 15 వాహనాలకు, ఒక డీసీఎంకు వేలం పాట నిర్వహించామని పాటదారులు వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొన్నట్లుత తెలిపారు. మొత్తం వాహనాలకు రూ.3 లక్షల 41 వేల ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు.

Wanted
MARKETING TEAMS
మార్కెటింగ్ టీం కావలెను
పార్ట్ టైం / ఫుల్ టైం
రిటైర్డ్ ఎంప్లాయిస్, గృహిణులు, జాబ్ లేని వారు, జాబ్ ఉన్న వారు..
స్టూడెంట్స్.. అందరూ అర్హులే.. ఏజ్ లిమిట్ లేదు.. లక్షల్లో ఆదాయం
డబ్బు సంపాదించాలన్న
కసి పట్టుదల ఉన్న ప్రతి ఒక్కరికి ఇదొక
సువర్ణావకాశం
ఒక పేదవాడు ధనవంతుడు అవ్వడానికి
ఉన్న ఏకైక మార్గం రియల్ ఎస్టేట్ మాత్రమే
ఈ గోల్డెన్ అవకాశాన్ని ఉపయోగించుకోండి
అలాగే ఈ నెంబర్ ని సంప్రదించండి
9391662839 / 9392112739

GOVERNMENT OF TELANGANA
తెలంగాణ ప్రభుత్వము
FCDA
Future City
Development Authority
ఈ ఏరియాలో రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ చేయూటకు స్త్రీ పురుషులు మరియు
రిటైర్మెంట్ ఎంప్లాయిస్ ఎల్ఐసి రియల్ ఎస్టేట్ ఫీల్డ్ వర్క్ చేయుటకు 25 ఏళ్ల పైబడిన
బాగా కష్టపడే వ్యక్తులు ఫస్ట్ పెరటిగా తీసుకోబడును చదువు ఉన్న లేకున్నా పరవాలేదు
మిగతా డీటెయిల్స్ కొరకు సంప్ర : 9391662739 ఛ 9392112739

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

## జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మాక్వానాకు అస్వస్థత.. ఆస్పత్రికి తరలింపు



**రాజమండ్రి, మార్చి 7 :** జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మాక్వానా(శనివారం) రాజమండ్రిలో విస్తృత్తంగా పర్యటించారు. ఈ పర్యటనలో కిషోర్ మాక్వానా.. స్వల్ప అస్వస్థతకు గురికావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. రాజమండ్రిలోని ఓఎన్జీసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఓఎన్జీసీ అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. సమావేశం జరుగుతున్న సమయంలోనే కిషోర్ మాక్వానా అస్వస్థతకు గురయ్యారు. ఈ సమావేశంలో ఉండగానే ఆయనకు వాంతులు కావడంతో వెంటనే అధికారులు స్పందించి సమీపంలోని డెల్టా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించగా ప్రస్తుతం ఆయన ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతున్నట్లు సమాచారం. అధికారులు వెంటనే స్పందించడంతో ఎలాంటి ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో కిషోర్

# పద్మావతి మహిళా యూనివర్సిటీ పరిశోధనలు అనేక జాతీయ సంస్థలకు ఉపయోగం:

**తిరుపతి, మార్చి 7 :** పద్మావతి మహిళా యూనివర్సిటీ పరిశోధనలు అనేక జాతీయ సంస్థలకు ఉపయోగకరమని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీం వ్యాఖ్యానించారు. ఈ పరిశోధనలు కేవలం ప్రయోగశాలలకు మాత్రమే పరిమితం కాకూడదని సూచించారు. అవి సమాజ అభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలని ఆకాంక్షించారు. తిరుపతిలోని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో 22వ స్నాతకోత్సవ వేడుకలు (శనివారం) ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్, ఆయన సతీమణి సమీరా నజీర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్, ఎస్పీ, నగరపాలక సంస్థ కమిషనర్, స్థానిక ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర విశ్వవిద్యాలయాల వైస్ చాన్స్‌లర్లు పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ స్నాతకోత్సవం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ క్షిపణి శాస్త్రవేత్త శశికళ సిన్హాకు గౌరవ డాక్టరేట్‌ను గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రదానం చేశారు. శాస్త్ర సాంకేతిక రంగంలో ఆమె చేసిన సేవలను గుర్తిస్తూ ఈ గౌరవాన్ని అందించారు. విద్యార్థులకు పురస్కారాలు..స్నాతకోత్సవ వేడుకల్లో విద్యార్థులకు పెద్ద సంఖ్యలో పురస్కారాలు ప్రదానం చేశారు. విశ్వవిద్యాలయంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొత్తం 102 బంగారు పతకాలు అందజేశారు.



అదేవిధంగా పలువురు విద్యార్థులకు నగదు బహుమతులు కూడా ప్రదానం చేశారు. ఈ వేడుకలో భాగంగా 2591 మంది విద్యార్థులకు పీహెచ్‌డీ, ఎంఫిల్, పీజీ డిగ్రీలు ప్రదానం చేశారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యుల సమక్షంలో డిగ్రీలు స్వీకరించి ఆనందం వ్యక్తం చేశారు. మహిళా విద్య సమాజ అభివృద్ధికి కీలకం. ఈ సందర్భంగా గవర్నర అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తూ పలు ముఖ్య అంశాలను ప్రస్తావించారు. విద్య మనిషికి కేవలం ఉద్యోగ అవకాశాలకే కాకుండా బాధ్యత, మార్గదర్శనం, లక్ష్య నిర్దేశం కూడా ఇస్తుందని వ్యాఖ్యానించారు. చదువుకున్న మహిళలు కేవలం తమ కుటుంబాల అభివృద్ధికే కాకుండా దేశ ఆర్థిక ప్రగతికి, సామాజిక స్థిరత్వానికి కూడా ప్రధాన కారణమవుతారని పేర్కొన్నారు. మహిళా విద్య సమాజ అభివృద్ధికి కీలకమని వివరించారు. పరిశోధన రంగాల్లో పురోగతి..సమాజానికి ప్రయోజనం కలిగించే పరిశోధనలు చేయాలని విద్యార్థులను గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రోత్సహించారు. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో జరుగుతున్న పరిశోధనలు ఇప్పటికే అనేక జాతీయ సంస్థలకు ఉపయోగపడుతున్నాయని అభినందించారు. విశ్వవిద్యాలయం విద్య, పరిశోధన రంగాల్లో మంచి పురోగతి సాధిస్తోందని గవర్నర్ పేర్కొన్నారు. తన ప్రసంగం ముగింపు సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్.. 'దేవి మహత్యం' నుంచి కొన్ని శ్లోకాలు చదివి వినిపించారు. స్నాతకోత్సవ వేడుకలో విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విశ్వవిద్యాలయ చరిత్రలో మరో ఘట్టంగా నిలిచిందని అధ్యాపకులు, విద్యార్థులు తెలిపారు.

# ముఖ్యమంత్రి సమీక్షంలో 130 మంది మావోయిస్టులు జనజీవనంలోకి అడుగు

### – మావోయిస్టులకు ప్రాణ రక్షణ కల్పించడం, తో పాటు అన్ని రకాల ప్రభుత్వం సహాయాలు అందిస్తుంది

**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 7:** ఆయుధాలు, హింస ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం దొరకదని, ప్రజాస్వామిక మార్గంలోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. అజ్ఞాత మావోయిస్టులు ఆయుధాలను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలోకి వచ్చి, తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. లొంగిపోయే మావోయిస్టులకు ప్రాణరక్షణ కల్పించడంతో పాటు, సాధారణ జీవితం గడిపేందుకు ప్రభుత్వం అన్ని రకాల సాయం అందిస్తుందని భరోసా ఇచ్చారు. మావోయిస్టులు జనజీవనంలోకి రావాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపునకు స్పందిస్తూ, హైదరాబాద్‌లోని ఐసీసీసీలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సమక్షంలో 130 మంది మావోయిస్టులు పోలీసులకు లొంగిపోయారు. వీరిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు, ఒక రీజినల్ కమిటీ సభ్యుడు, పది మంది డివిజనల్ కమిటీ సభ్యులు, 46 మంది ఏరియా కమిటీ సభ్యులు, 70 మంది పార్టీ సభ్యులు ఉన్నారు. లొంగిపోయిన మావోయిస్టులు తమతో పాటు 124 అత్యాధునిక ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. ఒకేసారి ఇంత పెద్ద సంఖ్యలో ఆయుధాలతో లొంగిపోవడం తొలిసారి అని అధికారులు పేర్కొన్నారు.



ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, జనజీవన స్రవంతిలో కలవాలన్న రాష్ట్ర ప్రభుత్వ పిలుపును విశ్వసించి మావోయిస్టులు ముందుకు రావడం శుభపరిణామమన్నారు. లొంగిపోయిన ప్రాణాలకు ఎలాంటి హాని కలగకుండా, వారికి ఆర్థిక సహాయం, ఇతర వసతులు కల్పిస్తామనే నమ్మకం కలిగించిన పోలీసు ఉన్నతాధికారులను అభినందించారు. మహాత్మా గాంధీ తన శాంతియుత పోరాటంతో ఒక యుద్ధాన్ని జయించిన స్థాయిలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఎంత పెద్ద సమస్యకైనా చర్చల ద్వారానే పరిష్కారం సాధ్యమని, నేడు దేశాల మధ్య యుద్ధాలు జరిగినా చివ రకు చర్చల ద్వారానే సమస్యలు పరిష్కరించుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నదన్నారు. ఇటీవల లొంగిపోయిన మావోయిస్టు ముఖ్య నేతలు దేవ్ జీ, దామోదర్, రాజిరెడ్డి, చంద్రన్న తదితరులతో సమావేశమైనప్పుడు వారి పునరావాసానికి సంబంధించిన కొన్ని ప్రతిపాదనలు తన ముందుంచారని ముఖ్యమంత్రి తెలిపారు. ఆ ప్రతిపాదనలను కేంద్ర హోం మంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

మావోయిస్టుల లొంగుబాటు, పునరావాసం విషయంలో తెలంగాణ ప్రభుత్వం మానవీయ కోణంలో వ్యవహరిస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 2024 జనవరి నుంచి ఇప్పటివరకు తెలంగాణలో 721 మంది మావోయిస్టులు లొంగిపోయారని తెలిపారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మెరుగైన ఆర్థిక ప్యాకేజీపై కేంద్ర ప్రభుత్వంతో, అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని, ఇందిరమ్మ ఇళ్లతో పాటు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సూచనల మేరకు చట్టపరమైన అంశాలను పరిశీలించి, కేసుల ఎత్తివేతపై ఆలోచన చేస్తామని, అవసరమైతే కేసుల పరిశీలనకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. సమాజంలో హింసకు స్థానం లేదని, ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతితో పాటు అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు ఆయుధాలు వదిలి లొంగిపోతే వారికి ఆరోగ్యం, ఆర్థిక వెసులుబాటు, నివాస వసతి కల్పించేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి గారు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి సమక్షంలో మావోయిస్టుల లొంగుబాటు సందర్భంగా రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, అదనపు డీజీ (ఇంటలిజెన్స్) విజయ్ కుమార్,
ఎస్ఐబీ ఐజీ సుమతి, ఇతర అధికారులు ఉన్నారు.

## అమరావతిలో మరో ప్రతిష్ఠాత్మక యూనివర్శిటీ ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి మరో ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థ ఏర్పాటవుతోంది. రాజధానిలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పెరల్ ఫస్ట్ ఆధ్వర్యంలో ఐఐయూఎల్ఈఆర్ (ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్) ఏర్పాటుకు కీలక ముందడుగు పడింది. అమరావతిలోని మందడం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంపై ఏపీ సీఆర్డీఏ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పెరల్ ట్రస్ట్‌ల తరఫున ప్రతినిధులు సంతకాలు చేశారు. ఏపీ సీఆర్డీఏ ఐఐయూఎల్ఈఆర్ కోసం అమరావతిలోని



శాఖమూరులో 55 ఎకరాల భూమిని భారత బార్ కౌన్సిల్ ట్రస్ట్ పెరల్ ఫస్ట్‌కు కేటాయించింది. సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్, పెరల్ ఫస్ట్ చైర్మన్ ఎంపీ మనన్‌కుమార్ మిశ్రా ఆలోచనతో ఈ ప్రాజెక్ట్ ప్రారంభమైంది. అమరావతిలో ఈ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తే.. దేశంలోనే అత్యున్నతంగా ప్రపంచస్థాయి ప్రమాణాలతో న్యాయవిద్య, పరిశోధనలు, ప్రొఫెషనల్ శిక్షణ అందుబాటులోకి వస్తుంది. ఈ యూనివర్శిటీ నిర్మాణానికి ఏకంగా రూ.300 కోట్లు దశలవారీగా కేటాయిస్తారు. ఈ నిధుల్ని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ పెరల్ ఫస్ట్ చూసుకుంటుంది. ఈ ప్రాజెక్టు ప్రారంభిస్తే 200 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి అంటున్నారు. ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అమరావతిలో ప్రత్యేక ప్రాజెక్టుల నిర్మాణం, పర్యవేక్షణకు సంబంధించి ఏజీఐసీఎల్ (అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్)ని ఏర్పాటు చేసింది. అయితే ఏపీ ప్రభుత్వం ఏజీఐసీఎల్ స్వయంప్రతిపత్తి గల సంస్థగా మార్చింది.. ఈ మేరకు బిజినెస్ రూల్స్‌లో సవరణ చేసింది. ఏపీ ప్రభుత్వం అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహం స్మృతివనం, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ, అభివృద్ధి వంటివి ఏర్పాటు చేస్తున్నారు. ఈ స్పెషల్ ప్రాజెక్టుల కోసం ఏజీఐసీఎల్‌ను కంపెనీల చట్టం కింద ఎస్‌పీవీగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అమరావతిలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఐకానిక్ భవనాలపై సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయాల (హెచ్‌ఓడీ) టవర్స్, అసెంబ్లీ, హైకోర్టు భవనాల నిర్మాణ పర్యవేక్షణ బాధ్యతనూ ఏజీఐసీఎల్‌కు అప్పగించింది ఏపీ ప్రభుత్వం.

## ఉన్న బిడ్డలకే దిక్కులేదు.. ఇప్పుడు ముగ్గురు పిల్లలను కనాలా చంద్రబాబు పాలసీపై వైఎస్ షర్మిల మండిపాటు

**అమరావతి :** ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబ కొత్తగా ప్రతిపాదిస్తున్న పాపులేషన్ పాలసీ హాస్యాస్పదంగా ఉందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట పరిరక్షణ యాత్ర శనివారం ఏలూరు జిల్లాలో సాగుతోంది. ఉంగుటూరు నియోజకవర్గం, భీమడోలు మండల కేంద్రంలో జరిగిన రచ్చబండ కార్యక్రమామంలో ఆమె మాట్లాడుతూ పాపులేషన్ పాలసీపై మండిపడ్డారు .మీరిచ్చే బోడి 25 వేల కోసం



మూడో బిడ్డను కనమంటారా చంద్రబాబు అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఉద్యోగాలు లేక నిరు ద్యోగులు ఆటోలు తోలుకుంటూ, ట్యాక్సీ డ్రైవర్లుగా బ్రతుకుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో మీరిచ్చిన హా మీలు ఇంకా అమలుకు నోచుకోలేదని అన్నారు. చంద్రబాబు, జగన్ గారు కలిసి రాష్ట్రాన్ని 12 లక్షల కోట్ల అప్పుల కుప్ప చేశారని విమర్శించారు. సంక్షేమ పథకాలకు నిధులు లేవని, ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని, ఆరోగ్య శ్రీ పథకానికి 3 వేల కోట్లు, ఫీజు రీయింబర్స్ పథకానికి 6 వేల కోట్లు బకాయిలు పెట్టారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో 15 వేల కోట్ల విద్యుత్ చార్జీల భారం మోపారు. మాఫియాలు చేసుకుంటూ.. రాష్ట్రాన్ని దోచుకుంటూ బిడ్డలను కనమని చెప్తే ఎలా చంద్రబాబు అంటూ ప్రశ్నించారు. మహానేత వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉండగా కరువు పని పండుగలా సాగిందని చెప్పారు. మన్రేగా పథకంతో జరిగే లబ్ధిని, బీజేపీ ప్రభుత్వం తెచ్చిన వీబీ జీ రాంజీ చట్టంతో జరిగే నష్టాన్ని ఆమె వివరించారు.

# పెద్దల సభకు చింతకాయల విజయ్


నేటి రాజకీయాల్లో చాలా మంది ఎమ్మెల్యేల కొడుకులు నేరుగా ఎమ్మెల్యే లేదా ఎంపీ సీట్లు ఆశిస్తారు. కానీ చింతకాయల విజయ్ ఆలోచన వేరు. ఆయనకు పదవుల కంటే కార్యకర్తల ధైర్యం, నమ్మకం ముఖ్యం. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అరాచకాలు గరిష్ట స్థాయికి చేరినప్పుడు, కార్యకర్తలను భయపెట్టి అణచివేయాలని ప్రయత్నించారు. ఎవరూ ముందుకు రావడానికి సాహసించని క్లిష్ట సమయంలో, విజయ్ తన సొంత తమ్ముడిని వార్డు మెంబర్‌గా పోటీ చేయించారు. ఉన్నత విద్యావంతుడు, పెద్ద కుటుంబం నుంచి వచ్చినా, "మేము మీతోనే ఉన్నాం, చిన్న పదవైనా సరే కలిసి పోరాడతాం" అని కార్యకర్తలకు నిరూపించారు. లోకేష్ గారితో అనుబంధంగా ఉంటూ సోషల్ మీడియా కార్యకర్తలను ముందుండి నడిపించాడు, వారి మీద పడ్డ కేసులు పై నిరంతరం పార్టీ అధిష్టానంతో సమన్వయం చేస్తూ లాయర్లతో ఆ కేసులు పై పోరాడాడు. ఇవ్వన్నీ దృష్ట్యా ప్రస్తుతం దేశవ్యాప్తంగా రాజ్యసభ ఎన్నికల వేళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి నాలుగు రాజ్యసభ సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే తెలంగాణ, బిహార్, హర్యానా, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో నామినేషన్లు పూర్తయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో జూన్‌లో ఆ నాలుగు రాజ్యసభ సీట్లకు ఎన్నికలు జరగన



ున్నాయి. ప్రస్తుతం ఈ నాలుగు సీట్లలో వైసీపీ నుంచి అయోధ్యరామిరెడ్డి, పరిమళ్ నత్వానీ, పిల్లి సుభాష్ చంద్రబోస్ అలాగే టీడీపీ నుంచి సానా సతీష్ బాబు గార్లు ఎంపీలగా ఉన్నారు వారి పదవీకాలం త్వరలో ముగుస్తుంది. కావున అధికార కూటమికి (టీడీపీ, బీజేపీ, జనసేన) ఈ నాలుగు సీట్లు దక్కనున్నాయి. టీడీపీకి రెండు సీట్లు వస్తాయని, వాటిలో ఒకటి సానా సతీష్‌కు రెన్యూవల్ అవుతుందని తెలుస్తోంది. మరో సీటు కోసం టీడీపీలో తీవ్ర పోటీ నెలకొంది. చింతకాయల విజయ్, కీలారు రాజేష్ వంటి పేర్లు ఎక్కువ వినిపిస్తున్నాయి. ముఖ్యంగా నారా లోకేష్‌కు అత్యంత సన్నిహితుడైన చింతకాయల విజయ్ గారి పేరు ఈ రేసులో ముందుందని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. చింతకాయల విజయ్ కి చాలా సానుకూలతలు ఉన్నాయి వాటిలో ప్రథమంగా చూడాల్సింది అనేక బాషల పై తనకు పట్టు ఉండడం ముఖ్యంగా హిందీ, ఇంగ్లీష్ విజయ్ అనర్గళంగా మాట్లాడగలడు, అంతేకాకుండా రాజకీయ పరిజ్ఞానం, విషయ పరిజ్ఞానం తనకు బిగ్గెస్ట్ ప్లస్.. ఇవ్వన్ని కాకుండా యువతకు ప్రాధాన్యత ఇవ్వాలనే సంకేతంగా ఆయన్ని రాజ్యసభకు పంపాలని పార్టీ భావిస్తోంది. కులాలు, ప్రాంతాలు, సామాజిక సమతుల్యం వంటి అంశాలు కూడా ఆయనకు అనుకూలంగా ఉన్నాయి. నమ్మకస్థుడిగా, కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలిచిన విజయ్‌కు రాజ్యసభ సీటు దక్కే అవకాశం బలంగా కనిపిస్తోంది!

# దుర్గమ్మను ఎన్నిసార్లు దర్శించుకున్నా తనివి తీరదు

**విజయవాడ, మార్చి 7:** మహా కుంభాభిషేకం సందర్భంగా విజయవాడ కనకదుర్గమ్మను(హోంమంత్రి వంగలపూడి అనిత, మంత్రి అచ్చెన్నాయుడు(శనివారం) దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు దేవస్థానం అధికారులు. అమ్మవారి దర్శనానంతరం కంచి కామకోట పీఠాధిపతులను హోం మంత్రి అనిత కలిశారు. అనంతరం హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమ్మవారిని ఎన్నిసార్లు దర్శించుకున్నా తనివి తీరదని తెలిపారు. (ఆదివారం) ఉదయం 9 గంటలకు మహా కుంభాభిషేకం ప్రారంభమవుతుందని చెప్పారు. ఈరోజు, రేపు అంతరాలయ దర్శనం నిలిపివేస్తారని అన్నారు. ప్రతి 12 ఏళ్లకు వచ్చే ఈ మహా కుంభాభిషేకం మహోత్సవాన్ని వీక్షించేందుకు లేక్ష మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. ఈ మహోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. ఇంద్రకీలాద్రిపై మహా కుంభాభిషేక మహోత్సవాలు రెండోరోజుకు చేరుకున్నాయి.



# తిరుమల లడ్డూకు నెయ్యి కొనుగోళ్లపై సీఐడీతో విచారణ జరిపించాలి

అమరావతి : ఏపీలో రాజకీయంగా వైయస్ జగన్‌ను ఎదుర్కోలేక చంద్రబాబు కుట్రలు చేస్తున్నాడని వైయస్ఆర్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డిఆరోపించారు. శనివారం తాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడారు. శ్రీవారి లడ్డూ కల్తీపై చంద్రబాబు తప్పుడు ప్రచారం వెనుక ఒక పెద్ద ఆర్థిక కుంభకోణం దాగి ఉందనే విషయం కూడా బయటికి వచ్చిందని ఆరోపించారు. తిరుమల లడ్డూకు నెయ్యి కొనుగోళ్లపై సీఐడీ తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే లడ్డూపై చేసిన ఆరోపణల ద్వారా, అధిక ధరలకు నెయ్యిని టీటీడీ నుంచి కొనిపించి 200 కోట్ల పైన దోపిడీ చేశారని పేర్కొన్నారు. రూ.650 ఖర్చు చేస్తే నాణ్యమైన నెయ్యి అయిపోతుందా? అని, గతంలో కంటే నెయ్యి నాణ్యత మెరుగ్గా ఉండటానికి చంద్రబాబు ఏమైనా చర్యలు తీసుకున్నాడా? . వైసీపీ హయాంలో ఉన్న అవే ప్రమాణాలతో టెస్టులు జరుగుతుండటం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ఫ్యామిలీకి చెందిన హెరిటేజ్ ఎలాగూ




పాలు, పెరుగు, నెయ్యి వ్యాపారంలో ఉండటంతో, తమ డెయిరీ పార్టనర్స్‌తో కలిసి లబ్ధి పొందే కుట్రకు తెరదీశారని విమర్శించారు. 2014 నుంచి టీటీడీ కొనుగోలు చేసిన నెయ్యి రేట్లు చూస్తే చంద్రబాబు అధికారంలోకి వచ్చాక భారీగా 104 శాతం ధరలు పెరిగాయని వెల్లడించారు. టెండర్ నిబంధనలపై కూటమి చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, నిబంధనలు కఠినతరం చేసిన తర్వాత కూడా అవే కంపెనీలు టెండర్లు వేసి అర్హత సాధించి నెయ్యి సప్లై చేస్తున్నాయని దుయ్యబట్టారు. టెండర్ నిబంధనల వల్ల కొత్త సంస్థలేవో వచ్చి నాసిరకం నెయ్యిని సప్లై చేయడంలాంటిది ఏదీ జరగలేదని స్పష్టం చేశారు. మార్కెట్ లో ప్యాకింగ్ చేసిన నెయ్యే రూ.550 కి దొరుకుతున్నప్పుడు రూ.750 కి టీటీడీకి ఎందుకు సప్లై చేస్తుందని, పెద్ద డెయిరీ సంస్థలు ఎందుకు టెండర్లలలో పాల్గొనడం లేదని , ఎప్పుడూ ముగ్గురు ప్లేయర్లే ఎందుకు ఫీ సప్లై చేస్తున్నారని ప్రశ్నించారు. దేవుడి ప్రసాదాన్ని కూడా అనుమానంతో చూసే పరిస్థితి తీసుకొచ్చారని చంద్రబాబుపై మండిపడ్డారు. ఇదంతా చేసింది టీటీడీకి సప్లై చేసే నెయ్యి రేటును పెంచి, తద్వారా తన సిండికేట్ కు లబ్ధి చేకూర్చుకోవడానికేనని సజ్జల ఆరోపించారు.

Printed, Published & Owned by BATTU LAXMI NARAYANA ; Printed at BATTU PRINTERS, PLOT NO 30 .ROAD NO 2. MADHRA NAGAR. MANSURABAD .LBNAGAR R R DIST., TELANGANA,
Published from BATTU.PUBLICATIONS, H.NO PLOT NO 30 .ROAD NO 2. MADHRA NAGAR. MANSURABAD .LBNAGAR, R R DIST. Editor: BATTU LAXMI NARAYANA, CELL:9951693876